తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

## <u>విద్యార్థుల బస్ పాస్ ల దరఖాస్తులను ఆన్ లైన్ లో ఫార్వర్డ్ చేస్తున్నప్పుడు ఆయా విద్యాసంస్థల అధిపతులు (ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్) పాటించవలసిన నిబంధనలు:</u>

- విద్యార్థులకు బస్ పాస్ లను ధృవీకరించే ముందు ఆయా కళాశాలలు తాము అందించే అన్ని కోర్సుల వివరాలను, అవసరమైన పత్రాలను టిఎస్ఆర్టీసీ బస్ పాస్ కార్యాలయం లో అందజేసి, అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లించి నమోదు చేయడం ద్వారా బస్ పాస్ కోడ్ ను పొందాలి. <u>అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లించిన విద్యాసంస్థ లకు చెందిన విద్యార్థుల కు మాత్రమే బస్ పాస్‌లు ఇవ్వబడును.</u>
- ప్రభుత్వ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థలు అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించకుండా మినహాయించబడ్డాయి.
- ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మరియు టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ <u>https://online.tsrtcpass.in</u> లో ప్రచురించిన నోటీసు ప్రకారం మే మరియు జూన్ నెలలలో ప్రతి విద్యా సంవత్సరానికి ప్రతి విద్యాసంస్థ క్రొత్త బస్సు పాస్ కోడ్ మంజూరు కొరకు లేదా పాత కోడ్ ను పునరుద్ధరణ కొరకు సంబంధిత అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లించవలెను.
- విద్యా సంస్థలు <u>https://mis.tsrtcpass.in</u> వెబ్ సైట్ ద్వారా విద్యా సంస్థ కు ఇవ్వబడిన ప్రత్యేక యూజర్ లాగిన్ అకౌంట్ ద్వారా దరఖాస్తు ఫారమును ఆర్టీసీకి ఆన్ లైన్ లో ఫార్వర్డ్ చేయాలి. విద్యార్థి బస్ పాస్ దరఖాస్తు పత్రాన్ని ఆన్ లైన్ లో ధ్రువీకరణ చేస్తున్నప్పుడు, ఆ సంస్థ యొక్క ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్ ఆ విద్యార్థి యొక్క వివరాలను సరి చూసుకుని సరైన విద్యార్థి ఐతే ఆ విద్యార్థి యొక్క దరఖాస్తు ఫారమును ఆర్టీసీకి ఆన్ లైన్ లో ఫార్వర్డ్ చేయాలి. ఆన్ లైన్ ద్వారా విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేసిన తరువాత వచ్చే కంప్యూటర్ ముద్రిత రసీదును ఆ సంస్థ యొక్క ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్ ధ్రువీకరణ చేయాలి.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

- బస్సు పాస్ కోసం దరఖాస్తు చేసే విద్యార్థి ఫుల్ టైం కోర్స్ రెగ్యులర్ విధానం లో చదువుతూ ఉండాలి.

- సాయంత్రం వేళ నడపబడే కళాశాల లో చదువుతున్న విద్యార్థులు నిరుద్యోగ సర్టిఫికేటును సమర్పించాలి.

- స్టైపెండ్ లేదా ఫెలోషిప్ తీసుకుంటున్న విద్యార్థుల బస్సు పాస్ దరఖాస్తుల ను ధ్రువీకరించ రాదు.

- 35 సంవత్సరాలు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న విద్యార్థుల బస్సు పాస్ దరఖాస్తుల ను ధ్రువీకరించ రాదు.

- 12 సంవత్సరాల వయస్సుండి 7 వ తరగతి చదువుతున్న బాలురు మరియు 18 సంవత్సరాల వయస్సుండి 10 వ తరగతి చదువుతున్న బాలికలు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కోసం అర్హులు . ఈ ఫ్రీ పాస్ లు ప్రతి సంవత్సరం జూన్ నెల మొదలుకొని సెప్టెంబర్ 30 వ తేదీ వరకు మాత్రమే జారీ చేయబడతాయి. తదుపరి ఫ్రీ పాస్ లు ఇవ్వబడవు. ఫ్రీ పాస్ పోగొట్టుకున్నను లేదా చిరిగినను మరియొక ఫ్రీ పాస్ 30 వ తేదీ సెప్టెంబర్ తర్వాత ఇచ్చే అవకాశం లేదు.

- ఫ్రీ ( సిటీ & డిస్ట్రిక్ట్ ), రూట్ ( సిటీ & డిస్ట్రిక్ట్ ) పాసులు తీసుకునే విద్యార్థుల యొక్క దరఖాస్తుల ను ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్ ధ్రువీకరణ చేస్తున్నప్పుడు అట్టి దరఖాస్తులు విద్యార్థుల నివాస స్థలం చిరునామా నుండి విద్యా సంస్థ చిరునామాకు మాత్రమే వుండేటట్టు తప్పనిసరిగా చూడాలి.

- అడ్మిషన్ రద్దు చేయబడిన, చదువు మానేసిన, దీర్ఘకాలికంగా గైర్హాజరు అవుతున్న విద్యార్థుల వివరాలు తప్పనిసరిగా తెలియజేయవలెను. తద్వారా అట్టి విద్యార్థుల బస్ పాస్ సదుపాయాన్ని నిలిపివేయడం జరుగుతుంది.

- టిఎస్ఆర్టీసీ డేటా బేస్ లో నమోదు చేయబడిన విద్యాసంస్థ వివరాలలో, తదుపరి పేరు / చిరునామా / బోధన చేసే కొత్త కోర్సులు వంటి ఏవైనా మార్పులు ఉన్నయెడల ఆ సంస్థ విద్యార్థుల బస్సు పాస్ దరఖాస్తులను ధ్రువీకరణ చేసి ఫార్వర్డ్ చేయక ముందే అవసరమైన పత్రాలను సమర్పించి, ఆయా మార్పులను నమోదు చేయించాలి లేనియెడల ఆ విద్యాసంస్థ పై జరిమానా (రూ.25,000/- లేదా అంతకు మించి) విధించడం , క్రమశిక్షణ చర్య తీసుకోవడం , బస్సు పాస్ కోడ్ ను బ్లాక్ చేయడం జరుగుతుంది.

- కోర్సు ముగిసిన, దూర విద్యా విధానం లో చదివే విద్యార్థుల దరఖాస్తులు మరియు స్టైపెండ్ లేదా ఫెలోషిప్ తీసుకుంటున్న విద్యార్థుల దరఖాస్తులు మరియు సంస్థ యొక్క సిబ్బందిని విద్యార్థి గా పరిగణిస్తూ ధ్రువీకరణ చేసి ఫార్వర్డ్ చేయరాదు. యదార్థ విద్యార్థులు కాని దరఖాస్తుల ధ్రువీకరణ తీవ్రంగా పరిగణింపబడుతుంది. అలా పంపబడిన బస్ పాస్ ల మొత్తం మరియు ఆర్డినరీ జనరల్ బస్ పాస్ (ప్రస్తుతం రూ.770/ -) మొత్తానికి వచ్చే వ్యత్యాసం ను వసూలు చేయడం తో పాటు విద్యాసంస్థ పై జరిమానా (రూ.25,000/- లేదా అంతకు మించి) విధించడం , క్రమశిక్షణ చర్య తీసుకోవడం, బస్సు పాస్ కోడ్ ను బ్లాక్ చేయడం జరుగుతుంది.

- విద్యార్థుల యొక్క దరఖాస్తుల వాస్తవికతను ధృవీకరించడానికి, టిఎస్ఆర్టీసీ తనిఖీ అధికారులు/ సిబ్బంది విద్యాసంస్థను సందర్శించేటప్పుడు, బస్ పాస్ కోడ్ అలాట్ మెంటు లెటర్ / అడ్మిషన్ రిజిస్టర్ / అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లింపు వివరాలు / స్టూడెంట్స్ అలాట్ మెంటు ఆర్డర్ మొదలైన వివరాలను మరియు బస్ పాస్ తీసుకున్న సదరు విద్యార్థిని చూపమన్నపుడు చూపించడం తప్పనిసరి గా ఏర్పాటు చేయవలెను. తనిఖీ పూర్తి అయిన తర్వాత స్కూల్/కాలేజీ/యూనివర్సిటీ లెటర్ హెడ్ పై ఆ వివరాలను నమోదు చేసి తనిఖీ అధికారులు/ సిబ్బంది కి అందజేయవలెను.

- తనిఖీ ప్రక్రియ ప్రారంభించడంలో ఆలస్యం, తనిఖీ కొరకు అడ్మిషన్ రిజిస్టర్ చూపించకపోవడం, ప్రక్రియ నిర్వహణ లో సహకరించకపోవడం, ప్రక్రియ నిర్వహించుటకు తిరస్కరించడం, తనిఖీ ప్రక్రియ తర్వాత లేఖను జారీచేయకపోవడం వంటి విషయాలు తీవ్రంగా పరిగణించబడును. ఇట్టి విషయాలలో ఎటువంటి నోటీసు లేకుండా స్కూల్/కాలేజీ/యూనివర్సిటీ బస్ పాస్ కోడ్ బ్లాక్ చేయబడుతుంది. తదుపరి అట్టి సంస్థ ఇచ్చే సంతృప్తికరమైన వివరణపై విద్యాసంస్థ కోడ్ పునరుద్ధరించబడుతుంది. విద్యాసంస్థ ఇచ్చే వివరణపై సంతృప్తి చెందని యెడల, కార్పొరేషన్ నియమాల ప్రకారం, అట్టి విద్యాసంస్థ ల బస్సు పాస్ కోడ్ బ్లాక్ చేయడం,జరిమానా (రూ.25,000/- లేదా అంతకు మించి) విధించడం జరుగుతుంది.

- ఒక సంస్థ యొక్క బస్ పాస్ కోడ్ ను ఇతర విద్యాసంస్థలు దుర్వినియోగం చేయడం / ఒక బ్రాంచ్ బస్ పాస్ కోడ్ ను అదే గ్రూపులోని ఇతర బ్రాంచ్ లు దుర్వినియోగం చేయడం / నమోదు చేయబడిన చిరునామా వద్ద కాకుండా వేరే చిరునామా లో తరగతులు నిర్వహించడం/ నమోదు చేసిన కోర్సులు కాకుండా వేరే కోర్సుల విద్యార్థుల యొక్క దరఖాస్తుల ను ధృవీకరించడం/ ఒక సింగిల్ కోడ్ తో వేర్వేరు బ్రాంచ్‌ల విద్యార్థుల యొక్క దరఖాస్తులను ధృవీకరించడం వంటి విషయాలు తీవ్రంగా పరిగణించబడును. ఇట్టి విషయాలలో కార్పొరేషన్ నియమాల ప్రకారం, అట్టి విద్యాసంస్థ ల బస్సు పాస్ కోడ్ బ్లాక్ చేయడం, జరిమానా (రూ.25,000/- లేదా అంతకు మించి) విధించడం జరుగుతుంది.

- విద్యార్థుల దరఖాస్తు లను ధృవీకరించే ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్ కాకుండా అధికారమివ్వబడిన ఇతర వ్యక్తుల నమూనా సంతకాలు, విద్యాసంవత్సరం ప్రారంభించటానికి ముందే తప్పనిసరిగా తెలియజేయవలెను.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

- విద్యాసంస్థ ల యొక్క విలీనానికి సంబంధించి, అట్టి విద్యాసంస్థ ల విలీనాన్ని ధృవీకరించే అవసరమైన పత్రాలను, విద్యార్థుల బస్ పాస్ యొక్క దరఖాస్తుల ను ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్ ధృవీకరించడం కంటే ముందుగా సమర్పించ వలెను.

- స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాలలు తమ విద్యార్థుల కు బస్సు పాస్ సదుపాయాన్ని పొందేందుకు, తత్సంబంధిత అథారిటీ చే జారీ చేయబడిన స్వయంప్రతిపత్తి యొక్క మంజూరు కాపీని, కళాశాల అందించే కోర్సులతో సహా కోర్సుల వారీగా అకడమిక్ క్యాలెండర్ ను సమర్పించాలి.

- ఎయిడెడ్ సంస్థలన్నీ, గ్రాంట్ ఇన్ ఎయిడ్ కాపీ (కళాశాలల విషయంలో) / DEO లేదా MEO యొక్క ప్రొసీడింగ్స్ (పాఠశాలల విషయంలో), మాధ్యమంతో పాటుగా మంజూరు చేయబడిన సెక్షన్లు, సిబ్బంది జీతాలకు సంబంధించి తాజా బడ్జెట్ కాపీ సమర్పించాలి.

- స్కూల్/కాలేజీ/యూనివర్సిటీ యజమాన్యము తమ విద్యాసంస్థ నోటీసు బోర్డు లో బస్ పాస్ లు తీసుకునే విద్యార్థుల సౌకర్యార్థం టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in , టిఎస్ఆర్టీసీ చే కేటాయించబడిన బస్ పాస్ కోడ్ మరియు ఈ క్రింద తెలియజేయబడిన బస్సు పాస్ కేంద్రాల పేర్లు సవివరంగా ఏర్పాటుచేయవలెను.

1. రేతిఫైలు-సికింద్రాబాద్ 2. ఓల్డ్ సీబీఎస్-హాంగర్ 3. సనత్ నగర్ 4. మెహదీపట్నం 5. చార్మినార 6. అఫ్జల్ గంజ్ 7. ఉప్పల్ 8. ఈ సి ఐ ఎల్ క్రాస్ రోడ్ 9. దిల్ సుఖ్ నగర్ 10. ఇబ్రహీం పట్నం 11. మేడ్చల్ 12. కాచిగూడ 13. కూకట్ పల్లి బస్సు స్టేషన్ 14. షాపూర్ నగర్ 15. బి హెచ్ ఈ ఎల్ - కీర్తి మహల్ 16. ఎన్ జి ఓ కాలనీ 17. హయత్ నగర్ 18. శంషా బాద్ 19. మిధాని. 20. మొయినాబాద్ 21. పఠాన్ చెరు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

22. ఘట్ కేసర్ 23.ఎల్ బి నగర్. 24. తార్నాక 25. బాలానగర్ 26. అబిడ్స్ 27.రిసాల బజార్ 28. కేపీహెచ్ బీ 29. ఫారుఖ్ నగర్ 30. లింగంపల్లి 31. మియాపూర్ 32. కందుకూరు 33. ఎస్ ఆర్ నగర్ 34. అల్వాల్ 35. జగద్గిరిగుట్ట 36. వనస్థలిపురం 37. రామంతాపూర్ 38. అరాంఘర్ 39. జేబీఎస్ 40. సేరేడ్‌మెట్ క్రాస్ రోడ్.

సి. వినోద్ కుమార్
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
గ్రేటర్ హైదరాబాద్ జోన్
టిఎస్ఆర్టీసీ